తేది - 11/01/2019

పత్రికా ప్రకటన

# టీఎస్ఐఐసీ కార్యాలయంలో

సంక్రాంతి ముగ్గుల పోటీలు # # ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు #

# విజేతలకు బహుమతులను అందజేసిన ఎండీ నర్సింహారెడ్డి#

(హైదరాబాద్ - జనవరి 11)

సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా శుక్రవారం టీఎస్ ఐఐసీ ప్రధాన కార్యాలయ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేలా వారు ముగ్గులు వేశారు. మరికొందరు నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ముగ్గులు వేసి రంగులతో అందంగా తీర్చిదిద్దారు. అనంతరం సంస్థ అధికారులతో కలిసి ముగ్గులను టీఎస్ ఐఐసీ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి పరిశీలించారు. మహిళా అధికారులతో కూడిన న్యాయ నిర్ణేతల కమిటీ ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతిని భవాని, ద్వితీయ బహుమతి స్వప్న, తృతీయ బహుమతి అనుపమ ఎంపికయ్యారు. గెలుపొందిన మహిళా ఉద్యోగులకు టీఎస్ ఐఐసీ ఎండి నర్సింహారెడ్డి, సీఈవో మధుసూదన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా ఉద్యోగులకు సంక్రాంతి పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 23 నుండి 25 వరకు టీఎస్ ఐఐసీ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో  టీఎస్ -ఐఐసీ ఛీఫ్ జనరల్ మేనేజర్ గీతాంజలి, జిఎంలు కళావతి, నరసింహం,  ఆర్ సి కుమార్, డిజిఎం కవిత, టీఎస్ ఐఐసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విఠల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

********

పీఆర్ఓ టూ టీఎస్ ఐఐసీ చైర్మన్.